# Prime Minister inaugurates the Bapu-Bangabandhu Digital Exhibition

March 26, 2021

---

# బాపూజీ-బంగబంధు డిజిటల్ ప్రదర్శనను ప్రారంభించిన ప్రధానమంత్రి

మార్చి 26, 2021

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ తన రెండు రోజుల బంగ్లాదేశ్ పర్యటనలో భాగంగా ఆ దేశ ప్రధాని గౌరవనీయులైన షేక్ హసీనాతో కలసి ‘బాపూజీ-బంగబంధు’ డిజిటల్ ప్రదర్శనను ప్రారంభించారు. దక్షిణాసియా ప్రాంత దేశాలకు చెందిన ‘బాపూజీ, బంగబంధు’ ఇద్దరూ సకల మానవాళికీ ఆదర్శప్రాయులైన నాయకులు కాగా… వారి ఆలోచనా విధానం, సందేశాలు నేటికీ ప్రపంచవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తుంటాయి.

ఈ ప్రదర్శన సంరక్షక అధికారి శ్రీ బిరాద్ యాజ్ఞిక్ దేశాధినేతలిద్దరికీ ఇందులోని విశేషాలను విశదీకరించగా, షేక్ రెహానా కూడా వారితో కలసి ప్రదర్శనను సందర్శించారు.

ఢాకా
మార్చి 26, 2021

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.